- అమెరికాలో మరో భారతీయుడి హత్య
- పాక్‌లో అతిపెద్ద పక్షంగా నవాజ్ షరీఫ్ పార్టీ
- ఆపరేషన్ థియేటర్‌లో ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్
- కూటమికి దెబ్బ.. పంజాబ్‌లో ఆప్ ఒంటరిపోరే
- పెంపుడు జంతువులకూ బీమా సౌకర్యం

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పులి నకనక.. ఎరగా జింక

కాగజ్‌నగర్ కారిడార్‌లో పులులకు ఆహారంగా జింకలు అటవీశాఖ నిర్ణయం › 13

ఆదివారం SUNDAY 11.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 + 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 227 ‖ వెల (Price) రూ.8.00 | విదియ

ఆదివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 6-15. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 9-09 వరకు. నక్షత్రం: శతభిషం సాయంత్రం 5-39 వరకు. వర్జ్యం: రాత్రి 11-20 నుంచి రాత్రి 12-46 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-48 నుంచి సాయంత్రం 6-14 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-43 నుంచి సాయంత్రం 5-28 వరకు. అమృతకాలం: ఉదయం 11-19 నుంచి పగలు 12-43 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## ఎన్డీయేలోకి మరిన్ని పార్టీలు

**పార్టీల పొత్తులపై త్వరలోనే నిర్ణయాలు ఉంటాయి**
**ఫ్యామిలీ ప్లానింగ్ కుటుంబానికే, రాజకీయానికి కాదు**
**రాజకీయ కూటమి ఎంత పెద్దదైతే అంత మంచిది**
**నమ్మి వచ్చే వారితో జట్టు కట్టడానికి మేమెప్పుడూ రెడీ**
**పొత్తు ధర్మం మేరకే చిన్నపార్టీలకూ సీఎం పదవిచ్చాం**
**టైమ్స్ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా**
**మూడోసారి కూడా ఎన్డీయేదే అధికారమని ధీమా**
**లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ తెస్తామని వెల్లడి**

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): ఎన్డీయేలోకి కొత్త మిత్రులు వస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పొత్తులపై త్వరలోనే నిర్ణయాలు వెలువడుతాయన్నారు. త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పొత్తులకు సంబంధించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్ కుటుంబపరంగానే బాగుంటుందని, రాజకీయపరంగా కాదని షా పేర్కొన్నారు. రాజకీయ కూటమి ఎంత పెద్దగా ఉంటే అంత మంచిదన్న షా.. రాష్ట్రాలలోని పరిస్థితులను బట్టి ఎన్డీయే కూటమి నుంచి కొందరు బయటకు వెళ్లి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో నిర్వహించిన టైమ్స్‌గ్రూప్ ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో ఆయన మాట్లాడారు.

**నమ్మి వచ్చిన పార్టీలతో జట్టు కడతాం**

రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్డీ), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) వంటి ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరతాయా? అని పొత్తుల గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానమిస్తూ.. త్వరలో ఎన్డీఏలోకి కొత్త › 11వ పేజీలో

రూ.2,75,891 కోట్లతో 'ఓట్ ఆన్ అకౌంట్'

# గ్యారెంటీ లేని బడ్జెట్

**పాత పథకాలకు కేటాయింపులు రద్దు.. సొంత డిక్లరేషన్లూ బుట్టదాఖలు**

**ఆరు గ్యారెంటీలకు 1.75 లక్షల కోట్లు అవసరం.. ఇచ్చింది 53 వేల కోట్లే!**



బడ్జెట్ ప్రతులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందజేస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

- తెలంగాణకు ఖ్యాతి తెచ్చిన సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో నిధులు విదిల్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- తాను ప్రకటించిన ఐదు డిక్లరేషన్లకూ ఎగనామం
- అమలు చేస్తామనుడే తప్ప పైసా ఇవ్వని సర్కార్
- గ్యారెంటీలకు మూడోవంతే నిధుల కేటాయింపు
- అంబేద్కర్ అభయహస్తం ఊసేలేని తొలి పద్దు
- పత్తాలేని నిరుద్యోగభృతి.. ఆటోడ్రైవర్లకు ఊరటేది?
- అంచనాలు, కేటాయింపులకు మధ్య భారీ తేడా
- విద్యకు 15% ఇస్తామని మ్యానిఫెస్టోలో హామీ.. తీరా తొలి బడ్జెట్‌లో 7.75శాతమే కేటాయింపు

| తెలంగాణ బడ్జెట్ (రూ. కోట్లలో..) | |
|---|---|
| తెలంగాణ బడ్జెట్ | 2,75,891 |
| రెవెన్యూ వ్యయం | 2,01,178 |
| మూలధన వ్యయం | 29,669 |
| ద్రవ్యలోటు | 32,557 |
| రెవెన్యూ మిగులు | 5,944 |

*పదేండ్లలో ప్రపంచాన్ని అబ్బురపర్చిన తెలంగాణ పథకాలు.. కాంగ్రెస్ బడ్జెట్‌లో నిర్వీర్యమైపోయాయి. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 'ఓట్‌ఆన్ అకౌంట్' బడ్జెట్.. గ్యారెంటీల అమలుపై ప్రభుత్వ చిత్తశుద్ధిని తేటతెల్లంచేసింది. డిక్లరేషన్లూ డీలా పడ్డాయి. పాత, ప్రఖ్యాత పథకాలకు కేటాయింపులు రద్దు చేయడం, అద్భుతాలంటూ ఊదరగొట్టిన ఆరు గ్యారెంటీలకు అత్తెసరు నిధులు కేటాయించడం గమనార్హం. సాగు ప్రధానమైన తెలంగాణలో వ్యవసాయ కేటాయింపులు బలహీనంగా ఉన్నాయి. మొత్తం 83వేల కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం 19వేల కోట్లకే సరిపెట్టింది.*

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఎన్నికల వేళ, ఆ తర్వాత ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పదే పదే ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వం మాట నిలుపుకోలేకపోయింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుకు రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, వేసిన అంచనాలకు, కేటాయింపులకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్తున్నా.. అందులోని అంశాలు కలిపితే మొత్తం దాదాపు 16 హామీలు ఇచ్చింది. ఇందులో రెండు అంశాలు మినహా మిగతా 14 ఆర్థికంగా ముడిపడి ఉన్నవే. వీటిని అమలు చేయాలంటే ఏటా సుమారు రూ.1.70 లక్షల కోట్ల మేర అవసరం అవుతాయని గతంలో ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం మాత్రం రూ.53 వేల కోట్లు మాత్రమే › 12వ పేజీలో



## రైతు నోట్లో మట్టి

రుణమాఫీ, రైతుబంధుకు కాంగ్రెస్ మొండిచెయ్యి

మొత్తం 83 వేల కోట్లకు ఇచ్చింది 19వేల కోట్లే

**వ్యవసాయానికి కేటాయింపులు అత్తెసరే.. ఒక్క రైతు భరోసాకే 22వేల కోట్లు కావాలి**
**తొలి పద్దులోనే అన్నివర్గాలకు అన్యాయం.. నిరుద్యోగులు, ఉద్యోగుల ఆశలపై నీళ్లు**
**భట్టి 24 గంటల కరెంట్ ఓ మిలీనియం జోక్.. 15 గంటలూ ఇస్తలేరు, చాలెంజ్!**
**2,500 'మహాలక్ష్మి' సాయం ఏమైంది?.. పింఛన్లపై అడిగితే సీఎం నోరుమెదపరేం?**
**గృహజ్యోతి అమలుకు రూ.8వేల కోట్లు అవసరం.. ఇచ్చింది రూ.2,400 కోట్లే** › 10
**మామీద ఏడ్చి, మీరెలా 59వేల కోట్లు అప్పు తెస్తారు?.. బడ్జెట్‌పై హరీశ్‌రావు ఆగ్రహం**

## 13 నుంచి ప్రజా ఉద్యమం



› 2

- కాంగ్రెస్ చేతకానితనంవల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు
- తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెట్టిన రేవంత్
- జలహక్కులు కాపాడేందుకు పెద్దఎత్తున తరలిరండి
- 'చలో నల్లగొండ' సభను విజయవంతం చేయండి
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌కు అవగాహన లేదు
- రాజకీయ దురుద్దేశంతోనే బురద చల్లుతున్నారు
- మేడిపండులా రాష్ట్ర బడ్జెట్.. హామీలన్నీ గాలికి..
- ఆరు గ్యారెంటీలకు రూ.1.25 లక్షల కోట్లు కావాలి
- బడ్జెట్‌లో ప్రభుత్వం ఇచ్చింది రూ.53 వేల కోట్లే
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## మార్చి 4లోగా ప్రతిపాదనలివ్వండి

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలను కోరిన పీఆర్సీ కమిటీ

వేతన సవరణపై నిరుడు కమిటీని నియమించిన కేసీఆర్ ప్రభుత్వం

రిటైర్డ్ ఐఏఎస్ శివశంకర్ నేతృత్వంలో పీఆర్సీపై అధ్యయనం › 8



### ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతం

ఉద్యోగుల భవిష్యనిధిపై మూడేండ్ల గరిష్ఠానికి వడ్డీ రేటు › 16

ట్రస్టీల బోర్డు భేటీలో నిర్ణయం

### ఫాస్టాగ్‌కు ఇక గుడ్‌బై! › 11

అతిత్వరలో అమల్లోకి జీపీఎస్ ఆధారిత టోల్

### ఎడ్‌సెట్ నోటిఫికేషన్ మార్చి 4న

**6 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**
**మే 23న రెండు సెషన్లలో పరీక్ష** › 8



### ఆగిన మరో ఆటోడ్రైవర్ గుండె › 14

ఉపాధి కోల్పోయి మనోవేదన

కరీంనగర్ జిల్లా చామనపల్లిలో గుండెపోటుతో భూమయ్య మృతి







